క్లుప్తంగా

ఇరువర్గాల మధ్య ఘర్షణ

• ఇద్దరికి తీవ్రగాయాలు

ఆత్మకూరు: పాతకక్షల నేపథ్యంలో ఇరువర్గాలు మారణాయుధాలతో దాడి చేసుకున్న ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని పడకండ్లలో శనివారం జరిగింది. ఎస్సై ముత్యాలరావు కథనం మేరకు.. ఉదయగిరి శ్రీనివాసులు, టి.వెంకటేశ్వర్లు మధ్య కొంత కాలం నుంచి మనస్పర్ధలు ఉన్నాయి. వారు తరచూ గొడవ పడుతుండేవారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి వెంకటేశ్వర్లు గొడ్డలితో ఉదయగిరి శ్రీనివాసులుపై దాడికి పాల్పడ్డాడు. తలకు తీవ్రగాయమై అధిక రక్తస్రావమైంది. ఉదయగిరి శ్రీనివాసులు గుజ్జు కర్రతో వెంకటేశ్వర్లుపై దాడి చేయడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని క్షతగాత్రులను తొలుత ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం నెల్లూరు ఆస్పత్రికి తరలించారు. శ్రీనివాసులు పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గృహసారథులే కీలకం



మాట్లాడుతున్న జేసీఎస్ కో–ఆర్డినేటర్

చేజర్ల: 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి ప్రజలకు అవసనరమైన సేవలందించడంలో గృహసారథులు కీలకమని మండల జేసీఎస్ కో–ఆర్డినేటర్ భాల గంగాధర్‌రెడ్డి చెప్పారు. మండలంలోని కోటితీర్థం సచివాలయ పరిధిలోని టీకేపాడులో గృహసారథులకు శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, చప్పడి రామకృష్ణయ్య నాయుడు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

8న రెవెన్యూ సమస్యలపై సమీక్ష



మాట్లాడుతున్న శ్రీనివాసులునాయుడు

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): ఆత్మకూరు నియోజకవర్గంలోని రెవెన్యూ సమస్యలపై ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 8న కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్లతో సమీక్ష సమావేశం జరుగుతుందని మర్రిపాడు మండల రెవెన్యూ కమిటీ సమన్వయకర్త గంగవరపు శ్రీనివాసులునాయుడు తెలిపారు. మర్రిపాడులో శనివారం విలేకరుల సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. మండలాల వారీగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమన్వయకర్తలను నియమించారని, మండలంలోని బాధిత రైతులు తమ మండల సమన్వయకర్తల దృష్టికి రెవెన్యూ సమస్యలను తీసుకెళ్లి తగు పరిష్కారం పొందవచ్చునన్నారు. ఈ నెల 15న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా ఆత్మకూరులో నిర్వహిస్తున్నారని, నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి యువకులు ఈ జాబ్‌మేళాకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కన్నపురెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, చంద్రా నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలో అందుబాటులో ఎరువులు

వరికుంటపాడు: వరికుంటపాడు సొసైటీ కార్యాలయంలో రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నాయని సొసైటీ అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, కార్యాలయ సీఈఓ ఎం.రత్నయ్య శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయాలు జరుగుతాయన్నారు. 20–20–013 కాంప్లెక్స్ ఎరువులు 200 బస్తాలు ఉన్నాయన్నారు. ఒక బస్తా ధర రూ.1,200, ఇఫ్కో డీఏపీ 260 బస్తాలు ఉన్నాయని, బస్తా ధర రూ.1,350, యూరియా 280 బస్తాలు ఉన్నాయని, ధర రూ.267 ఉందన్నారు.

సామర్థ్యానికి మించి ప్రయాణికుల్ని చేరవేస్తే చర్యలు



అవగాహన కల్పిస్తున్న సీఐ గిరిబాబు

ఉదయగిరి: ఆటోవాలాలు సామర్థ్యానికి మించి ప్రయాణికులను చేరవేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ గిరిబాబు, ఎస్సై కె.ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. శనివారం ఉదయగిరిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఆటోలను తనిఖీ చేసి అధిక సంఖ్యలో ప్రయాణికులను చేరవేస్తున్న పది ఆటోలను అదుపులోకి తీసుకుని జరిమానా విధించారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, యూనిఫాం ధరించాలన్నారు. డ్రైవరు పక్కన ప్రయాణికులను కూర్చో బెట్టుకోరాదన్నారు, అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు.

మరణం లేని మహనీయుడు

• వైఎస్సార్‌కు మహా నివాళి

కావలి: మహనీయులకు మరణం ఉండదని, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కన్నుమూసి 14 ఏళ్లు అయినా ఆయన ప్రజల గుండె గూడుల్లో చెరగని స్థానాన్ని ఏర్పరుచుకున్నారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో వాడవాడలా వైఎస్సార్ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పట్టణంలోని ట్రంక్‌రోడ్డులో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పేరు వినగానే ఏ పేదవాడికైనా ఆయనే గుర్తుకు వస్తారన్నారు. పేదవాడి ఏ గుండెను తాకినా వైఎస్సార్, వైఎస్సార్ అని వినిపిస్తుందన్నారు. పేద ప్రజల జీవితాల్లో ఒక వెలుగు తెచ్చారని గుర్తు చేశారు. వైఎస్సార్ తర్వాత అలుముకున్న చీకటిలో వెలుగు రేఖ వైఎస్ జగన్ అని అన్నారు. పేదలను ఆదుకునే విషయంలో తండ్రి వైఎస్సార్ ఒక అడుగు ముందుకు వేస్తే, ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాలుగు అడుగులు వేస్తూ, రాజన్న పాలనను అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మాట మీద నిలబడే తత్వమే ప్రజల్లో డాక్టర్ వైఎస్సార్ అంటే ఒక నమ్మకాన్ని సృష్టించిందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, ఈతముక్కల చంద్రశేఖర్‌రెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కుందుర్తి కామయ్య, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరు చిన్న పుల్లయ్య, నగ్గళ్ల శ్రీనివాసకిరణ్, షేక్ అబ్దుల్ రహీం, మండలి కృష్ణారావు, డేగా రాము, షేక్ నాయబ్ రసూల్, షేక్ ఖమర్‌బాబు, తిరువీధి ప్రసాద్, అమరా వేదగిరి, సత్య, నాగేశ్వరమ్మ, చేవూరు పద్మ, శారద ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

అల్లూరులో..

అల్లూరు: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డికి శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం, స్థానిక బస్టాండ్ సెంటర్, అల్లూరు పేటసత్రం, దళితవాడ, తూర్పువీధిలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, వైఎస్సార్ సీపీ నాయకులు దండా కృష్ణారెడ్డి, సీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఉస్మాన్, మేడా శ్రీనివాసుల రెడ్డి, చెంతాటి కరుణాకర్, తాండ్ర మల్లి, మేడా మాధవ్, మునిరాజ్, సుధ, రసూల్, పోలయ్య, జంషీర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో..

బిట్రగుంట: బోగోలు మండలంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం నిర్వహించారు. పార్టీ మండల నాయకులు మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించి అంజలి ఘటించారు. అనంతరం ప్రధాన కూడలిలోని వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలతో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తూపిరి పెంచలయ్య, బోగోలు సర్పంచ్ పందిపాటి అనిత, జెడ్పీటీసీ సభ్యురాలు మద్దిబోయిన కీర్తన, కోఆప్షన్ సభ్యుడు నాయబ్ రసూల్, నాయకులు అంకులయ్య, పాశం రవీంద్రబాబు, తుమ్మల రమణయ్య, సుందరరాజు, రాజా, మేకల సాల్మన్ రాజు, పోతల ప్రసాద్, వార్డు సభ్యులు సూరపనేని శ్రీనివాసులు, తోటపల్లి సాగర్ పాల్గొన్నారు.

సంక్షేమ సంతకం వైఎస్సార్

వింజమూరు (ఉదయగిరి): దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమానికి సంతకమని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. వింజమూరులో వైఎస్సార్ 14వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ తన పాలనలో పేద ప్రజల ఎసంక్షేమానికి ఎంతో కృషి చేశారని ఆయన అడుగు జాడల్లోనే ఆయన తనయుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి నడుస్తున్నారన్నారు. బంగ్లా సెంటర్, పంచాయతీ భవనం వద్ద వైఎస్సార్ విగ్రహాలకు రాజారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గణపం బాల కృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ గువ్వల కృష్ణారెడ్డి, మద్దూరు బాబు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు రేవునూరు శ్రీనివాసులురెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్ తదితరులు ఉన్నారు.



పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నాయకులు

వైఎస్సార్ చిరస్మరణీయుడు

దుత్తలూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. దుత్తలూరు సెంటర్‌లో శనివారం వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పండ్లు పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ మరణించి 14 ఏళ్లు పూర్తయినా ఇప్పటికీ ప్రజల గుండెల్లో దేవుడై కొలువు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేకపాటి అభినవ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు తుమ్మల వెంగయ్యచౌదరి, మండ్ల శ్రీనివాసులు, సర్పంచ్ యనమల సుబ్బమ్మ, నాయకులు ఎల్‌పీ కొండారెడ్డి, రంగయ్యనాయుడు, అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, చుండి చైతన్య, చుండి వెంకటేశ్వర్లు, యనమల వెంగయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మరపురాని మహానేత వైఎస్సార్

కొండాపురం: మరపురాని మహానేత వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర అన్నారు. శనివారం కొండాపురంలో వైఎస్సార్ 14వ వర్ధంతిని నిర్వహించారు. స్థానికంగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గుడవళ్లూరు సొసైటీ అధ్యక్షుడు కర్తం శ్రీనివాసులరెడ్డి, దావులూరి మాల్యాద్రి, పి.కమలాకర్, లక్ష్మణ్, దార్ల గోపి, బ్రహ్మారెడ్డి, పిన్నిక కొండయ్య తదితరులు ఉన్నారు. కొమ్మి పంచాయతీలో నాయకుడు ఎడ్లపల్లి వెంకటరమణయ్య, గుడవళ్లూరు సొసైటీ డైరెక్టర్ మన్నం వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి సేవా కార్యక్రమాలు చేపట్టారు. గొట్టిగుండాలలో ఎంపీటీసీ వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి వర్ధంతి వేడుకలను నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. కొండాపురంలో మాజీ మండల కన్వీనర్ చిమ్మిలి రాజేంద్రప్రసాద్ తన కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

వైఎస్సార్‌కు ఘన నివాళులు

వరికుంటపాడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని శనివారం మండలంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిర్వహించారు. వరికుంటపాడు బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంద్రా బాలగురవారెడ్డి, మండల మాజీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు ఆధ్వర్యంలో జేసీఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వరరెడ్డి ఇంటి వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ ఆర్.నాగేంద్ర, మండల వైస్ ఎంపీపీ డి.మధు, మాజీ సొసైటీ అధ్యక్షుడు కె.వెంకటరత్నం, మండల మాజీ కన్వీనర్లు జి.నాగభూషణం, జి.పుల్లయ్య, బూత్ కన్వీనర్ ఎం.మస్తానయ్య, మాజీ జెడ్పీటీసీ బి.శ్రీనివాసులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎం.శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్ జె.శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ డి.ఎర్రాఓబయ్య, వైస్ ఎంపీపీ సీహెచ్ మధు కో–ఆప్షన్ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ చిరస్మరణీయుడు

జలదంకి: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చేవూరు జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం నిర్వహించిన వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌కు నివాళులర్పించారు. వైఎస్సార్ సేవలను కొనియాడారు. అన్నవరంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, సర్పంచ్ గుమ్మడి రమేష్ వైఎస్సార్‌కు నివాళులర్పించారు. బ్రాహ్మణక్రాకలో జెడ్పీటీసీ మేదరమెట్ల శివలీల ఆధ్వర్యంలో చేజర్ల హరిబాబురెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వంటేరు రామచంద్రారెడ్డి, బంకా వెంకటరమణయ్య, ద్రోణాదుల కృష్ణారెడ్డి, జలదంకిలో ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, ఎస్వీ శేషారెడ్డి, కోర్సిపాటి రామిరెడ్డి, సోమవరప్పాడు, బ్రాహ్మణక్రాక, జమ్మలపాళెం, వేములపాడు, తిమ్మసముద్రం, కమ్మవారిపాళెం, కృష్ణాపాడు, కొత్తపాలెం, ఎల్ఆర్ అగ్రహారం, గోపన్నపాళెం గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. సేవా కార్యక్రమాలు చేపట్టారు.

రక్తదాన శిబిరం

కలిగిరి: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు కాటం రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. రక్తదాన శిబిరంలో 35 మంది రక్తదానం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగి దివ్య, ఉపసర్పంచ్ పాలూరి కొండారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు ములకా శ్రీనివాసులురెడ్డి, మండల యూత్ కన్వీనరు కోడూరు కృష్ణారెడ్డి, బొర్రా మస్తాన్‌రెడ్డి, స్థానిక నాయకులు రాఘవరెడ్డి, హజరత్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మోహన్, మనోహర్, ఖాజామైనుద్దీన్, వేమనారాయణ, ఇర్మియా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో కొలువైన వైఎస్సార్

ఆత్మకూరు: పేద, బడుగు, బలహీనవర్గాలతో పాటు అటు పారిశ్రామిక, ఇటు వ్యవసాయ రంగాలను ఆదుకుని స్వర్ణయుగంలా పరిపాలన సాగించిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారని పలువురు వక్తలు కొనియాడారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధాతప్త హృదయాలతో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. మున్సిపల్ బస్టాండ్ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని నాగేంద్రపురం, టెంకాయతోపు, చావడి వద్ద, హిల్ రోడ్డు ప్రాంతాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు ఆయా ప్రాంత నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు పెంచలయ్య, మహబూబ్‌బాషా, కామాక్షయ్య నాయుడు, పార్టీ నాయకులు కొండా వెంకటేశ్వర్లు, కొప్పోలు చిన్నపరెడ్డి, బాల అంకయ్య, ఎస్.ప్రతాప్, కలాం, ముతీవర్, కొండారెడ్డి, జయపాల్ రెడ్డి, నలిశెట్టి శీనయ్య, కేతా రవి, అంద్రా సుబ్బారెడ్డి, సయ్యద్ జమీర్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మేకపాటి అభినవ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ముటుకుందు లక్ష్మీరెడ్డి, చెన్ను శ్రీధర్‌రెడ్డి, ఓబులేసు తదితర నాయకులు పాల్గొన్నారు. మర్రిపాడులో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని తిక్కవరం, పొంగూరు, నందవరం, చిన్నమాచనూరు, ఏపిలగుంట, సింగనపల్లి, కృష్ణాపురం, పెగళ్లపాడు తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.

మహానేతకు ఘన నివాళి

ఆత్మకూరురూరల్: మండలంలోని పలు గ్రామాల్లో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు ఆయన 14వ వర్ధంతి సందర్భంగా శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బోయలచిరువెళ్లలో సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాసులరెడ్డి, నువ్వూరుపాడులో గడ్డం శ్రీనివాసులరెడ్డి, మహిమలూరులో సర్పంచ్ పట్టెడ చంద్రశేఖర్ తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించగా పలు సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



సంగం: దివంగత మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

డాక్టర్ వైఎస్సార్ విగ్రహావిష్కరణ

కావలి: దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా కావలి రూరల్ మండలం సర్వాయపాళెం–ఆనెమడుగు పంచాయతీల కూడలిలో గ్రామానికి చెందిన భరత్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ విగ్రహాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. సర్వాయపాళెం పొలిమేర నుంచి ఎమ్మెల్యేకు ఆనెమడుగు, సర్వాయపాళెం గ్రామాలకు చెందిన యువకులు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అక్కడ భరత్‌రెడ్డి ఇంట్లో కాసేపు నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం కాలినడకతో ఆనెమడుగు నుంచి సర్వాయపాళెం కూడలి వరకు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, భరత్‌రెడ్డి ముందు ఉండగా, వైఎస్సార్‌సీపీ జెండాలతో ర్యాలీగా విగ్రహావిష్కరణ కార్యక్రమం వద్దకు చేరుకొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, భరత్‌రెడ్డి

వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి

అనుమసముద్రంపేట: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని మండలంలో శనివారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిర్వహించాయి. ఏఎస్‌పేటలోని బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు జిలానీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించగా హసనాపురంలోని ప్రధాన కూడలిలో వైఎస్సార్‌సీపీ నాయకులు రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, సొసైటీ చైర్మన్ కె ప్రభాకర్‌రెడ్డి, అంబటి కోటిరెడ్డి, సూరా శ్రీనివాసుల రెడ్డి, గోడా భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సంధాని, షౌకాత్ ఆలీ, కొల్లా వెంకటేశ్వర్లు, పీ ఖాదర్, షకీల్ అహ్మద్, పీ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ పీ జయమ్మ, రమణయ్య, జీ వరమ్మ పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

సంగం: దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని మండలంలో శనివారం నిర్వహించారు. స్థానిక చెక్‌పోస్ట్ సెంటర్, ఎంజీఆర్ బ్యారేజ్‌ల వద్ద నున్న వైఎస్సార్ విగ్రహాలకు సంగం మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కంటాబత్తిన రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆనం ప్రసాద్‌రెడ్డి, మానికల చందన్‌కుమార్, జేసీఎస్ కో–ఆర్డినేటర్ ముడి మల్లికార్జునరెడ్డి, ప్రసాద్‌గౌడ్, కరీముల్లా, ఫణీంద్ర, పట్టాభి, రఘురామయ్య, జహంగీర్, రవీంద్రబాబు, శంకరయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు. వెంగారెడ్డిపాళెంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, సిద్ధీపురంలో గుండాల బాలచంద్రారెడ్డి, దువ్వూరులో సూరి మదన్‌మోహన్‌రెడ్డి, మర్రిపాడులో ముడి మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి

చేజర్ల: మండలంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం నిర్వహించారు. చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మడపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ తిరుపతి నాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పూనూరు రామమనోహర్ రెడ్డి, జేసీఎస్ కో ఆర్డినేటర్ బాలగంగాధర్ రెడ్డి, సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, వావిలేరు సర్పంచ్ రాంబాబు, యనమదల సర్పంచ్ నోటి సుందరరామిరెడ్డి, రవీంద్రనాయుడు, సుధీర్‌రెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో..

మండలంలోని పలుచోట్ల దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని సోమశిల, బొమ్మవరం అగ్రహారంలో పలువురు నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొమ్మవరం అగ్రహారంలో మండల జేసీఎస్ కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోమశిలలో నాయకులు గుండుబోయిన ఈశ్వరయ్య, కృష్ణయ్య, బొమ్మవరం అగ్రహారంలో సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ ఏ కొండారెడ్డి, ఉపసర్పంచ్ నారాయణరెడ్డి, పి మధు, అక్కలరెడ్డి భాస్కర్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.



వింజమూరు పంచాయతీ బస్టాండ్ వద్ద జరిగిన వర్ధంతిలో రాజారెడ్డి



దుత్తలూరు: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాజారెడ్డి



అల్లూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



బోగోలు ప్రధాన కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



కొండాపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్, నాయకులు



కలిగిరిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆత్మకూరు: మున్సిపల్ బస్టాండ్ వద్ద వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



బ్రాహ్మణపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మేకపాటి అభినవ్‌రెడ్డి



అనంతసాగరం మండలంలోని బొమ్మవరం అగ్రహారంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



చేజర్లలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



సోమవరప్పాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్ చేవూరు జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ సులోచనమ్మ



వరికుంటపాడు కన్వీనరు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



మర్రిపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్, మాజీ కన్వీనర్ తదితరులు



బోయలచిరువెళ్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



ఏఎస్‌పేట : వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

త్వరలో ఉపఖజానా కార్యాలయ భవనాలు ప్రారంభం

• జిల్లా ఖజానా అధికారి గంగాద్రి

ఉదయగిరి: జిల్లాలోని వింజమూరు, ఉదయగిరి ఉపఖజానా నూతన కార్యాలయ భవనాలను త్వరలో ప్రారంభిస్తామని జిల్లా ఖజానా అధికారి గంగాద్రి తెలిపారు. శనివారం ఆయన ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఉదయగిరిలోని ఖజానా కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రూ.1.08 కోట్లతో చేపట్టిన ఈ భవన నిర్మాణం మరో పక్షం రోజుల్లో పూర్తవుతుందన్నారు. వింజమూరులో భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. కావలి, ఆత్మకూరులో భవనాలు ప్రారంభించామన్నారు. కోవూరు ఉపఖజానా కార్యాలయ భవనానికి సంబంధించి మళ్లీ ప్రతిపాదనలు పంపి టెండర్లు ఆహ్వానిస్తున్నామన్నారు. జిల్లా ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు సైతం 90 శాతం పూర్తి చేశామన్నారు. అనంతరం స్థానిక ఉపఖజానా కార్యాలయంలో రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఓ మమత, ఏపీటీఎస్ఏ డైరెక్టర్ రమణారెడ్డి, ఏపీడబ్ల్యూఐటీసీ ఈఈ శ్యాంసన్, ఏఈ శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



భవనాన్ని పరిశీలిస్తున్న ఖజానా, ఇంజినీరింగ్ అధికారులు

బస్టాండ్‌లో దుకాణాలు కేటాయించండి

ఆత్మకూరు: పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎంజీఆర్ మున్సిపల్ బస్టాండ్‌లో గతంలో దుకాణాలు నిర్వహిస్తున్న 14 మందికి నూతన బస్టాండ్‌లో దుకాణాలు కేటాయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మకు కౌన్సిలర్లు వినతి పత్రం అందజేశారు. శనివారం 18, 20 వార్డుల కౌన్సిలర్లు గంధళ్ల వేణు, సూరా భాస్కర్‌రెడ్డితో పాటు పలువురు చైర్‌పర్సన్ వెంకట రమణమ్మను ఆమె చాంబర్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



చైర్‌పర్సన్‌కు వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు